ప్రజాశక్తి
శుక్రవారం 15 నవంబర్ 2024 5 అనంతపురం





యల్లనూరులో వర్షానికి తడిసిన ఆరబోసిన వరిధాన్యం

# సమస్యలపై సిపిఎం ప్రజాపోరు



ప్రజాపోరు నిరసనలో ప్రసంగిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు వి.సావిత్రి



అనంతపురం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పేదలు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు

**ప్రజా సమస్యల పరిష్కారంపై జిల్లా వ్యాప్తంగా ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల వద్ద సిపిఎం నిర్వహించిన ప్రజాపోరు ఆందోళనలు విజయవంతం అయ్యాయి. ఈ నెల 8వ తేదీ నుంచి సిపిఎం ప్రజాపోరు పేరుతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించాలని, మహిళలు, చిన్నారులపై దాడులు, అత్యాచారాలు నియంత్రించాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలనే తదితర డిమాండ్లతో ప్రజాపోరు కొనసాగింది. ఇందులో భాగంగా గురువారం నాడు అన్ని తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నాయకులు ఎండగట్టారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, కార్మికులు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.**

- ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు, కార్మికులు, రైతులు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక పాలనపై ఆగ్రహం
- జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు విజయవంతం

**అనంతపురం కలెక్టరేట్ :** అనంతపురం సిపిఎం నగర కమిటీల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం నగర కార్యవర్గం నాయకులు వెంకట నారాయణ, ఇర్ఫాన్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు వి.సావిత్రి, అనంతపురం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడులు హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఎన్‌డిఎ పరిపాలనతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. ధరలను నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. పెట్రోలు, డీజిల్ క్రూడాయిల్ ధరలు అంతర్జాతీయంగా తగ్గినప్పటికీ దేశంలో మాత్రం వాటి ధరలు తగ్గలేదన్నారు. మహిళలు, బాలికలు, దళితుల మీద దాడులు, అత్యాచారాలు పెరిగాయన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. వీటని పక్కదారి పట్టించడానికి బిజెపి ప్రభుత్వం జమిలి ఎన్నికల పేరుతో కొత్త డ్రామాకు తెరదీస్తోందన్నారు. రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంలాగే ట్రు అప్ పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేసిందన్నారు. గతంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన కూటమి నాయకులు ఇప్పుడు వాటిని వ్యవసాయ బోరుబావులు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సముదాయ భవనాలకు యథేచ్ఛగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. స్మార్ట మీటర్ల ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లు, జగన్ కాలనీల్లో గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కేశవనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు గోపాల్, ఏటీఎం నాగరాజు, ప్రకాష్, వలి, మసూద్ మహిళా సంఘం నాయకురాలు చంద్రిక, శంషాద్ డివైఎఫ్ఐ నాయకులు బాలు, నూరుల్లా, కెవిపిఎస్ నాయకులు వెంకటేష్, జీవ, రాజు, ఎన్టీఆర్ శీనా, గఫూర్, ప్రజానాట్యమండలి నాయకులు నాగేంద్ర, లక్ష్మీ నారాయణ, తిరుమలేష్, కాలనీ నాయకులు శంకర్, నల్లప్ప, నారాయణమ్మ, ప్రమీలమ్మ సిద్ధుతో పాల్గొన్నారు.

జిల్లా నిరసనలు 6లో

# నూర్పిడి సమయంలో వానలు

## 'అనంత'లో పలుచోట్ల వర్షం - పుట్లూరులో నేలకొరిగిన పంటలు

**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

జిల్లాలో పలుచోట్ల గురువారం నాడు వర్షం పడింది. మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడ్డాయి. అనంతపురం జిల్లాలో 31 మండలాలుంటే 18 మండలాల్లో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం పడింది. ఇందులో అత్యధికంగా పుట్లూరు మండలంలో 27.2మిల్లీమీటర్లు నమోదవగా, యల్లనూరులో 24.8, అనంతపురం నగరంలో 23.2, బుక్కరాయసముద్రంలో 18.2 మిల్లీమీటర్లు నమోదయింది. తక్కిన మండలాల్లో తేలికపాటి వర్షం పడింది. జిల్లా వ్యాప్తంగా చూసినప్పుడు సగటున 6.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది.

**నూర్పిడి సమయంలో వానలతో ఇక్కట్లు**

ఖరీఫ్ పంటలు నూర్పిడికి వచ్చిన సమయంలో నవంబర్‌లో వస్తున్న ఈ వర్షాలతో రైతులకు ఇక్కట్లు నెలకొన్నాయి. ప్రధానంగా వరి పంటలు కోత దశకు వచ్చాయి. కొన్నిచోట్ల కోతలు పూర్తయ్యి ధాన్యం అరబోసుకున్నారు. ఉన్నఫలంగా వర్షం వస్తుండటంతో ఆరబోసిన ధాన్యన్ని రక్షించుకోవడానికి రైతులు ఇబ్బందులు పడ్డాయి. ఒక మోస్తరు వర్షపాతం నమోదయిన పుట్లూరు, యల్లనూరు మండలాల్లో గాలులు కూడా వీయంతో మొక్కజొన్న, అరటి, బొప్పాయి పంటలు నేలకొరిగి దెబ్బతిన్నాయి. తక్కిన చోట్ల కూడా వర్షం ప్రభావం పంటలపై ఉంటుందని రైతులు చెబుతున్నారు. ప్రధానంగా కంది పంట పూతదశలోనూ, కాయదశలో ఉంది. ఈ సమయంలో వర్షాలొస్తే తెగుళ్ల వ్యాపించే అవకాశముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఈ నెలలో ఇదే అత్యధికంగా**

నవంబరు మాసంలో అనంతపురం జిల్లాలో వర్షాలు రావడం చాలా వరకు తక్కువనే చెప్పాలి. బుధవారం వరకు కూడా వర్షాలు తక్కువగానే నమోదయ్యాయి. సాధారణ వర్షపాతం 16 మిల్లీమీటర్లు అయితే రెండు మిల్లీమీటర్లు మాత్రమే నమోదయ్యింది. గురువారం ఒక్క రోజే 6.4 మిల్లీమీటర్లు నమోదయింది. మొత్తం సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు చూస్తే జిల్లాలో ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయింది. జూన్ నుంచి ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 437.1 మిల్లీమీటర్లు అయితే 568.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. సాధారణం కంటే 30 శాతం అధికంగా వర్షపాతం నమోదయింది. గతేడాది ఇదే సమయానికి 400 మిల్లీమీటర్లు మాత్రమే వర్షపాతం నమోదయ్యింది. ఈసారి మాత్రం అగస్టు, అక్టోబరు మాసాల్లో మంచి వర్షాలు పడ్డాయి.

### గాలివానకు నేలవాలిన పంటలు



పుట్లూరు మండలం చింతకుంటలో నేలకొరిగిన మొక్కజొన్న పంట

**పుట్లూరు :** గురువారం సాయంత్రం వీచిన గాలివానలకు పలు పంటలు నేలవాలాయి. సాయంత్రం ఒక్కసారిగా గాలితో కూడుకున్న వర్షం కురిసింది. దీంతో పుట్లూరు మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న, అరటి, బొప్పాయి పంటలు నేలకూలాయి. మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో రైతు సుధాకర్ రెడ్డి ఆరు ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న గాలి,వానకు నేలకూలింది. నెల రోజుల్లో పంట చేతికొచ్చే సమయంలో ఇలా జరగడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపరిహారం ఇవ్వాలని బాధిత రైతు కోరాడు.

**తడిసిన వరిధాన్యం**

**యల్లనూరు :** తుపాన్ ప్రభావంతో గురువారం వర్షం కురిసింది. దీంతో ఆరబెట్టిన వడ్లు నాని పోయి రైతులు ఇబ్బందులు పడ్డారు. కాగ పప్పుశనగ, మినుము, మొక్కజొన్న, పెసర, మిర్చి, పంటలకు ఈ వర్షం ఊరట నిస్తుంది రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డుపై ఇసుక డంపు



రోడ్డుపై ఉన్న ఇసుక డంపు

- రాజు రోడ్డులో రహదారికి అడ్డంగా ఇసుక
- పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

నగరంలోని ప్రధాన రహదారి రాజు రోడ్డు జిఆర్‌టీ జ్యువెల్లర్స్ పక్కన నిర్మాణంలో ఉన్న భవనానికి సంబంధించి రహదారిపైనే భారీగా ఇసుక డంపును వేశారు. దీనిని రెండు రోజులుగా తరలించకుండా అలాగే ఉంచడంతో ఆ ప్రాంతంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై ఇసుక డంపును ఉంచిన విషయంపై అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా ఆయన దానిని బుధవారమే తరలించామని తెలిపారు. అయితే గురువారం కూడా అక్కడ ఇసుక డంపు ఉండడం గమనార్హం. ఇదే విషయాన్ని ప్రజాశక్తి ఎసిపి దృష్టికి తీసుకురాగా పరిశీలిస్తామంటూ ఆయన సెలవిచ్చారు. దీన్నిబట్టి చూస్తే బిల్డర్లకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమేరకు సహాయక సహకారాలు అందిస్తున్నారనే ఇట్టే అర్థం చేసుకోవచ్చు. నగరంలో ఇక్కడ ఒక చోటనే కాకుండా పలు ప్రాంతాల్లోని ప్రధాన రహదారులపైనే ఇసుక, కంకరను వేస్తున్నా కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించని పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రజల ఇబ్బందులను గుర్తించి బిల్డర్లు రోడ్డుపై ఇసుక, కంకర తదితర వాటిని వేయకుండా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని నగరవాసులు కోరుతున్నారు.

# సహకార సంఘాలను బలోపేతం చేద్దాం

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

సహకార సంఘాలను బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేస్దామని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని జిల్లా సెంట్రల్ బ్యాంక్‌లో 71వ అఖిల భారత సహకార వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. ఇందులో భాగంగా నిర్వహించే వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఒ అరుణకుమారి, డిసిసిబి సీఈవో సురేఖారాణి, డిఎల్‌సిఒ ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు, సహకార సిబ్బంది పాల్గొన్నారు.



సహకర సంఘాల వారోత్సవాల ప్రారంభం కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ

# అహుడా ఛైర్మన్‌కు ఘన స్వాగతం

## అనంత సరిహద్దున జన సైనికుల సంబరాలు

**ప్రజాశక్తి-అనంతపురం, గుత్తి**

అహుడా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన టిసి.వరణ్‌కు జనసైనికులు ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జిల్లా సరిహద్దున బాటలో సుంకులమ్మ దేవాలయం వద్ద స్వాగతం పలికారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం భారీ కాన్వాయ్‌తో ర్యాలీగా అనంతపురం బయలుదేరారు. గుత్తి రోడ్డు ఐదులైట్ల సర్కిల్లో జనసేన నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు జిల్లా సహాయ కార్యదర్శులు అవ్వకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ ఆధ్వర్యంలో గజమాలతో అఖండ స్వాగతం పలికారు. అనంతపురం నగరంలోని అంబేద్కర్ ఫ్లైఓవర్ దిగిన తర్వాత భారీ ర్యాలీగా వస్తున్న వరుణ్‌కు జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో భారీ గజమాలతో స్వాగతం పలికారు. గుత్తి రోడ్డు నారాయణ కళాశాల వద్ద జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్ధు, వెంకట సాయి, విద్యార్థి నాయకులు పాపిరెడ్డిపల్లి పథ్వి, వినోద్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. శ్రీకంఠం సర్కిల్ వద్దకు ర్యాలీ రాగానే భారీ వర్షం కురిసింది. వర్షంలోనూ కార్యకర్తలు చెక్కుచెదరకుండా వరుణ్ స్వగహం వరకు ర్యాలీని కొనసాగించారు. స్వగహానికి ర్యాలీగా చేరుకున్న వరుణ్‌కు వీర మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు టిసి.నీరజ, టిసి కిషోర్‌లకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

**పవన్ కళ్యాణ్ మార్క్ చూపుతాం**
**అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్**

ఉమ్మడి అనంత జిల్లా అభివద్ధిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్క్ చూపిస్తామని అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్ తెలిపారు. అనంతపురం నగర అభివద్ధి విషయంలో అందర్నీ సమన్వయం చేసుకుని ముందుకెళ్తామన్నారు. కూటమినేతల పరస్పర సహాయ సహకారాలతో విశేష అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు.




టిసి.వరుణ్‌కు భారీ గజమాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు

# తాడిపత్రిలో వరుస దొంగతనాలు

## రేకులతో నిర్మించిన దుకాణాలే లక్ష్యం -సమాచార సేకరణకే పోలీసులు పరిమితం



దొంగతనం జరిగిన షాపులో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం



దుకాణంకు పైరేకులు కత్తిరించిన దృశ్యం

**ప్రజాశక్తి-తాడిపత్రి**

తాడపత్రి ప్రాంతంలో వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో వ్యాపారులు బెదిరిపోతున్నారు. గత రెండు మాసాల క్రితం కడప రోడ్డులోని ఒక వ్యాపార సముదాయంలో రేకులు కత్తిరించి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ సమయంలో పోలీసులు దొంగలను పట్టుకోవడంపై దృష్టి సారించకపోవడంతో పట్టణంలో వరస దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి యల్లనూరులోని ఐదు వ్యాపార దుకాణాలకు కన్నాలు వేసి దొంగలు అందులోని నగదును లూటీ చేశారు. 13వ తేదీ అర్ధరాత్రి కడప రోడ్డులోని రూరల్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో నాలుగు దుకాణాలకు కన్నం వేసి రూ.80 వేలు ఎత్తుకెళ్లారు. వీటిపై దుకాణదారుల ఫిర్యాదు మేరకు రూరల్ సిఐ శివ గంగాధర్ రెడ్డి, ఎస్ఐ ధరణిబాబు సంఘటన స్థలాలను పరిశీలించి క్లూస్‌టీమ్‌తో వివరాలు సేకరించారు. అక్కడ సిసి ఫుటేజీలను స్వాధీనం చేసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. గత రెండు మాసాలుగా చేస్తున్న దొంగతనాలన్నీ రేకుల షెడ్లలో నిర్మించిన దుకాణాల్లోనే జరుగుతుండడం గమనార్హం. గత రెండు రోజులుగా ఒక్కొక్క రోజు ఐదు షాపులకు కన్నాలు వేసి దొంగతనాలు జరుగుతుండంతో వ్యాపారులకు కంటిమీద కునుకులేకుండా పోతోంది. ఈ దొంగతనాలపై పోలీసులు సమాచార సేకరణతోనే సరిపెట్టకుండా దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా ఉంచాలని వ్యాపారులు కోరుతున్నారు.

# మార్కెట్‌లోకి ఆర్‌సిఎఫ్ అధునాతన యూరియా గోల్డ్

**ప్రజాశక్తి -అనంతపురం**

అనంతపురం ఉమ్మడి జిల్లాలోకి ఎరువుల కంపెనీ తమ నూతన ఉత్పాదన యూరియా గోల్డ్‌ను గురువారం విడుదల చేసినట్లు అనంతపురం వ్యవసాయ శాఖ డివిజన్ ఎడిఎ ఎం.రవి తెలిపారు. ఇది కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా, సల్ఫర్ నేలలకు అత్యంత అనుకూలమైదన్నారు. యూరియా గోల్డ్‌లో నైట్రోజెన్ 37 శాతం, సల్ఫర్ 17శాతం ఉన్నందున నేలలోకి నెమ్మదిగా నైట్రోజన్ విడుదల చేస్తుందని తెలిపారు. స్ప్లిట్ డోస్‌లో యూరియాను పూయాల్సిన అవసరం లేదన్నారు. ఎరువు బ్యాగు బరువు 40 కిలోలు పరిణామంతో రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్‌సిఎఫ్ యూరియా గోల్డ్ బ్యాగ్ ధర రూ.266 మార్కెట్‌లో లభిస్తుందని అన్నారు.





నూతన యూరియాను చూపుతున్న ఎడిఎ

# ఎంటెక్, ఎంఫార్మసీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాశక్తి -అనంతపురం**

అనంతపురం, పులివెందుల జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎంటెక్, ఓటిపిఆర్ఐ కళాశాలలో ఎం.ఫార్మసీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ డైరెక్టర్ ఆర్.కిరణ్మయి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కౌన్సిలింగ్ తర్వాత మిగిలిన సీట్లను కన్వీనర్ కోటాలో ఈ నెల 16న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీ పీజీ ఈసెట్ -2024లో అర్హత సాధించడంతో పాటు, డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు ఇందులో పాల్గొనవచ్చన్నారు. ఇంతవరకు ఎక్కడా అడ్మిషన్ తీసుకోకుండా ఉన్న విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఫీజురీయింబర్స్‌మెంట్‌కు అనర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్ల కాపీలతో ఈ నెల 16వ తేదీ ఉదయం 09 గంటలకు అనంతపురం జెఎన్‌టియు అడ్మిషన్స్ ఆఫీస్, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం భవనం వద్దకు రావాలన్నారు.

# అధ్వానంగా అయ్యప్ప స్వామి గుడి రోడ్డు

**ప్రజాశక్తి-రాయదుర్గం**

పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. శాంతినగర్ నుంచి అయ్యప్ప స్వామి గుడి, సిద్దులకొండకు వెళ్లే రహదారి గుంతలు తేలి రాకపోకలు చేసేందుకు వీల్లేకుండా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు నరసింహస్వామి కొండ ప్రాంతం నుంచి వచ్చే వంక నీరు ప్రవహించి సిద్దుల కొండ, అయ్యప్పగుడికి వెళ్లే రోడ్డు కోతకు గురైంది. గతంలో ఈ వంక నీరు సిద్దేశ్వర కాలనీ జమ్మిచెట్టు వెనుకవైపున ప్రవహించి ప్రధాన వంకలో నీరు ప్రవహించేవి. కొంతకాలం క్రితం ఈ ప్రాంతానికి చెందిన భూమి యజమాని సహజంగా ప్రవహించే వంక గట్టు హద్దులు మార్చడంతో పై భాగాన ప్రవహిస్తున్న వర్షపు నీరు అయ్యప్ప స్వామి గుడి రోడ్డు మీదుగా వెళ్తోంది. దీంతో పెద్ద ఎత్తున మట్టి కోత ఏర్పడి, ఈ రహదారిలో కనీసం సైకిల్ కూడా వెళ్లేందుకు వీల్లేనంత కష్టంగా మారింది. ఈ దారి వెంబడి నిత్యం అనేకమంది సిద్దుల కొండ , మైలార లింగేశ్వర స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంకు వెళుతుంటారు. సరస్వతీ శిశు మందిరం కూడా ఇక్కడే ఉంది. నిత్యం అనేకమంది రాకపోకలు సాగించే ఈ రహదారి ఇలా ఉండడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై వీధిదీపాలు కూడా లేకపోవడంతో రాత్రిళ్ళ నడిచి వచ్చేందుకు కూడా వీల్లేని పరిస్థితి ఉంది. నరసింహస్వామి వంక గతంలో ఎలా ప్రవహించేదో అదే విధంగా పక్కా కాలువ ఏర్పాటు చేయడం, అయ్యప్ప స్వామి గుడి రోడ్డులో పక్కా కాలువ రహదారి నిర్మిస్తేనే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఈ మేరకు మున్సిపల్ అధికారులు, పాలకమండలి ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.



కోతకు గురైన రోడ్డు

# ఎస్‌కెయులో ఎన్ఐఆర్ఎఫ్ బృందం పర్యటన

**ప్రజాశక్తి-అనంతపురం**

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్కు (ఎన్ఐఆర్ఎఫ్) బృందం గురువారం నాడు సందర్శించింది. ఈ బృందం విశ్వవిద్యాలయం ఉపకులపతి అనిత, రెక్టార్ ఆచార్య జి.వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్ బాబు తదితరులతో సమావేశం అయ్యింది. విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలతోపాటు, విద్యా బోధనకు సంబంధించి వివరాలను పరిశీలించింది. దీని ఆధారంగా విశ్వవిద్యాలయంకు జాతీయ స్థాయిలో ర్యాంకింగ్ నిర్ణయించబడుతుంది. పరిశీలనకు వచ్చిన బృందానికి హైదరబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజశేఖర్ నేతృత్వం వహించగా, పియూష్‌కంటి పనిఘరి కలకత్తా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, పుణేకు చెందిన సావిత్రిబాయి పూలే విశ్వవిద్యాలయం ప్రొఫెసరు సంజయ్ ధోలేలు సభ్యులుగానున్నారు. ఈ బృందం విశ్వవిద్యాలయం అధికారులతో ప్రత్యేక సమావేశమైంది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్ఐఆర్ఎఫ్ ఐదు అంశాలను ప్రధానంగా పరిశీలిస్తుందని చెప్పారు. అందులో బోధన, అభ్యాసం, వనరులు మొదటవని చెప్పింది. దీనికి 30 శాతం వెయిటేజీ ఉంటుందన్నారు. మరో 30 శాతం పరిశోధన, వృత్తిపరమైన అభ్యాసంకు ఉంటుందన్నారు. అవుట్‌రీచ్, ఇన్‌క్లిసివిటికి పది శాతం, గ్రాడ్యుయేషన్ ఫలితాలకు పది శాతం, పర్‌సెప్షన్‌కు పది శాతం వెయిటేజీనిచ్చి ర్యాంకింగ్‌ను నిర్ణయించనున్నట్లు రాజశేఖర్ వివరించారు.

# ఇసుక రీచ్ పరిశీలన

**ప్రజాశక్తి-యల్లనూరు**

మండల పరిధిలోని చిలమకూరు చిత్రావతి నదిలో గత నెల రోజుల నుంచి ఇసుక రీచ్ ఏర్పాటుకు ప్రయత్నలు సాగుతున్నాయి. దీనిని ఆ గ్రామస్తులు అంగీకరించడం లేదు. ఈ నేపథ్యంలో రీచ్ ప్రాంతాన్ని అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. నదిలో ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటి పోతాయని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను పరిశీలిస్తామని ఆర్డీవో వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ శేషారెడ్డి, ఆర్ఐ నారాయణమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



# సిపిఎం ప్రజాపోరు విజయవంతం

## జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

**జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు నిరసన కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. జిల్లాలోని అనంతపురం, శింగనమల, గుంతకల్లు, తాడిపత్రి, ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం, రాప్తాడు, బుక్కరాయసముద్రం, ఆత్మకూరు, గార్లదిన్నె, పుట్లూరు, యల్లనూరు, పెద్దపప్పూరు, పామిడి, పెద్దవడుగూరు, గుత్తి, వజ్రకరూరు, డి.హిరేహాళ్, కూడేరు, బొమ్మనహాళ్, కణేకల్లు మండల తహశీల్దార్ కార్యాలయాల వద్ద ప్రజాపోరు ఆందోళన కార్యక్రమాలు కొనసాగాయి. సమస్యలపై అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు.**

**ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం**

గ్రామపంచాయితీ కార్మికులకు, సంచారజాతుల కులస్తులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు దాడులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు సి.నాగేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికొదిలి పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ ఛార్జీల పేరుతో 20 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం వేసిందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలన్నారు. రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు అందించాలన్నారు. మహిళలు, చిన్నపిల్లలు, దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను నియంత్రించాలని కోరారు. సూపర్-6 వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించి వారికి కాలనీ ఏర్పాటు చేయాలన్నారు. సంచార జాతులకు చెందిన పూసల, ఎరుకల, వంశ రాజుల, మొండి తదితర కులాలకు చెందిన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహాలు నిర్మించి ఇవ్వాలన్నారు. దళితులు ఎదుర్కొంటున్న శ్మశానవాటిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.కుళ్లాయప్ప సీనియర్ నాయకులు వి.శివారెడ్డి రైతుసంఘం మండల కార్యదర్శి డి.శ్రీనివాసులు సిపిఎం మండల నాయకులు సి.నాగేంద్ర, నెట్టికంటయ్య, పుల్లయ్య, నాగరాజు, సంజీవరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణదుర్గం రూరల్ :** సిపిఎం చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా చేపట్టారు. అనంత రం ఆర్డీవో కార్యాలయ ఏవో ఎన్.ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని, లేనిచో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రఘు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షుడు వంశీ, సిపిఎం, సిఐటియు నాయకులు ఈశ్వర్, రామచంద్ర, అశోక్, మహేష్, విక్రమ్, గోపాలప్ప, సిద్ధ, వంశీ, నాగరాజు, ఇస్మాయిల్, బాషా, నవీన్, ఇషాక్, నరసింహా, గోవిందప్ప, నాగరాజు పాల్గొన్నారు.

**గుంతకల్లు రూరల్ :** సిపిఎం ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా ఆఖరి రోజైన గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివా సులు ఆధ్వర్యంలో తహశీల్దార్ రమాదేవికి వినతి పత్రం ఇచ్చారు. ధర్నాలో నాయకులు సురేంద్ర, జ్యోతి, మారుతిప్రసాద్, రమేష్, చంద్ర, అబ్దుల్లా, తిమ్మప్ప, చరణ్, బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** సిపిఎం చేపట్టిన ప్రజాపోరులో భాగంగా గుర్తించిన ప్రజా సమస్యలపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ బాలమ్మకు వినతి పత్రం సమర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, ఐద్వా మండల కార్యదర్శి రాజేశ్వరమ్మ, సిఐటియు మండల కార్యదర్శి జయమ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి రాము, ఆవాజ్ మండల కార్యదర్శి వలి మాట్లాడుతూ ఉచిత ఇసుక అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, సరస్వతి, వెంకటమ్మ, రైతులు పాల్గొన్నారు.

**బొమ్మనహాల్ :** సిపిఎం ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా మండలంలో నెలకొన్న సమస్యలపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ మునివేలుకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెన్నయ్య, శ్రీనివాసులు, ఓబులేసు, వన్నూరుస్వామి, కౌలు రైతుల సంఘం నాయకుడు తిప్పయ్య పాల్గొన్నారు

**పుట్లూరు :** సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ శేషారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. సిపిఎం నాయ కులు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను



రాయదుర్గంలో తహశీల్దార్ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు



బుక్కరాయసముద్రంలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఉపసంహరించుకుని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, వెంకటచౌదరి, పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, జె.పెద్దయ్య, టి.ఆదినారాయణ, అన్నయ్య, రైతులు రంగస్వామి, సుధాకర్, శ్రీనివాసులురెడ్డి, నాగేంద్ర, లక్ష్మయ్య పాల్గొన్నారు.

**శింగనమల :** సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి అక్కడ ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. భాస్కర్ మాట్లాడు తూ శింగనమల మండలాన్ని కరువు జాబితాలో చేర్చాల న్నారు. రాచేపల్లి వద్ద తోళ్ల పరిశ్రమను ప్రారంభించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. తరిమెల ఎస్సీ హాస్టల్‌ను కొత్త భవనంలోకి మార్చాలన్నారు. ఉల్లికల్లు ప్రజలకు ముంపు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కొండారెడ్డి, సుంకన్న, రామాంజనేయులు, శ్రీనివాసులు, కుళ్లాయి స్వామి, ఆంజనేయులు, ఓబిరెడ్డి, బాషా, పి.శ్రీనివాసులు, కుళ్లాయప్ప, మల్లేష్, రమణ, మునెప్ప, నారాయణ, వెంకటరాముడు, తిరుపాలు, సింగప్ప, కేశన్న, మల్లయ్య చిన్న వెంకటరమణ కుల్లయ్య స్వామి నాగరాజు పెద్ద మల్లేష్ భాష. తదితరులు పాల్గొనడం జరిగింది.

**ఉరవకొండ :** ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం లక్ష్యమని ఆ పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కన్వీనర్లు మధుసూదన్, విరుపాక్షి తెలిపారు. ఆయా మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి తహశీల్దార్లకు వినతులు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పెద్దముష్టూరు వెంకటేశులు, ప్రసాద్‌నాయక్, రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, మురళి, రవికుమార్, వీరాంజనేయులు, సిద్ధప్ప, రామాంజనేయులు నాయక్, సుధాకర్, రంగమ్మ, శివ, నాగేంద్ర, మహబూబ్‌బాషా, నాగన్న, విజయ్‌కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**తాడిపత్రి రూరల్ :** సిపిఎం మండల కార్యదర్శి జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ రజాక్‌వలికి అందజేశారు. కార్యకమంలో సిపిఎం నాయకులు రాజారామ్‌రెడ్డి, రామ్మోహన్, నాగరాజు, ఓబులేసు, హనుమంతరెడ్డి, శ్రీరాములు, శివ, మధు, చౌడయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**యల్లనూరు :** పెంచిన విద్యుత్ ఛార్జిలను వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరరావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఓబులేసు, సూరి, రమేష్, పాల్గొన్నారు.

**గార్లదిన్నె :** కూడేరు మండలంలోని పొడిచెరువు నుంచి కోటంక చెరువుకు నీరు వస్తున్న కాలువలో ఆక్రమణలను తొలగించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ కాలువను పునరుద్ధరించకపోతే సాగు, తాగునీటి సమస్య ఏర్పడుతుందన్నారు. మండల కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతూ కాలువ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కోటంక రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అనంతరం డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జునకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఓబులేసు, రామసుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, నాగమ్మ, మల్లికార్జున, సువర్ణ, సుభద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**గుత్తి :** సిపిఎం చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల, నాయకులు ఎం.మల్లేష్, యు.మల్లికార్జున, సి.రమేష్, ధను, బాలాజీ, నవీన్‌యాదవ్, కవిత, శ్యామల, మారి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

**రాయదుర్గం :** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాల యం ఎదుట ధర్నా చేపట్టి డిప్యూటీ తహశీల్దార్ వెంకటరాముడుకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్ర మంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు, శివ, తిప్పేస్వామి, ఓబులేష్, రమేష్, కృష్ణానాయక్, నాగరాజు, శంకర్, నాగ, ఆంజనేయులు, ఉమేష్, మల్లికార్జున, రామాంజనేయులు, బాబు, ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు వలి, అనిల్, జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**రాప్తాడు :** ప్రజా సమస్యలపై సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి టి. రామాంజనేయులు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమం లో ప్రాంతీయ కమిటీ సభ్యుడు ఎం.పోతులయ్య, బి.మధు, ప్రసాద్, వి.నాగేష్, బి.చంద్రశేఖర్‌రెడ్డి, పి.సుబ్బిరెడ్డి, గోవర్ధన్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా శాఖా గ్రంథాలయాల్లో వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అతిథులు గ్రంథాలయాల వల్ల కలిగే ప్రయోజనాలు, విశిష్టత, ఉద్యమకారుల త్యాగాలను వివరించారు.**

**ప్రజాశక్తి-అనంతపురం రూరల్**

నగరంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీ జెండాను ఆవిష్కరించారు. గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం డిజిటల్ లైబ్రరీ, వివిధ విభాగాలను సందర్శించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ శర్మ , మేయర్ మహమ్మద్ వసీం, అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సెక్రటరీ రమ, క్యాటరింగ్ రమణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**గుంతకల్లు :** స్థానిక గ్రంథాలయంలో ముఖ్య అతిథి సిఆర్పి రఘుకుమార్, ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి పి.కమ్మన్న గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అలాగే బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సహ గ్రంథాలయ అధికారిణి హేమలత, రికార్డు అసిస్టెంట్ రాము, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉరవకొండ :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంఇఒ ఈశ్వరప్ప తెలిపారు. పట్టనంలోని శాకా గ్రంథాలయంలో వారోత్సవాలను ముఖ్యఅతిథి ఎంఇఒ ఈశ్వరప్ప, సెంట్రల్ స్కూల్ హెచ్ఎం రాజేశ్వరి హాజరై ప్రారంభించారు. బాలల దినోత్సం పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై.ప్రతాప్‌రెడ్డి, విద్యార్థులు, ఫిజికల్ డైరెక్టర్ మారుతి ప్రసాద్, పాఠకులు పాల్గొన్నారు.


గుంతకల్లులో గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు

**కళ్యాణదుర్గం రూరల్ :** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి హెచ్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అలాగే జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ముఖ్య అతిథి శ్రీసరస్వతీ విద్యా మందిరం హెచ్ఎం తిరుమలరావు పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం, ఉపాధ్యా యులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే గ్రంథాలయాలకు వెళ్లడం, పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు కవిత, అనురాధ, అక్కమ్మ, పూజిత, గ్రంథాలయ సిబ్బంది కె.ఉమామహేశ్వరి, శ్యామల, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పుట్లూరు :** స్థానిక గ్రంథాలయంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జయరాముడు, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది, పిఇటి మురళి పాల్గొన్నారు.

**నార్పల :** స్థానిక గ్రంథాలయంలో అధికారిణి జీవన ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెంకటరెడ్డి, సామాజిక సేవా కార్యకర్త కెఎల్ఎన్ ప్రసాద్, రాష్ట్ర ఉత్తమ పాత్రికేయ అవార్డు గ్రహీత లక్ష్మీనారాయణ గ్రంథాలయాల ప్రాధాన్యత, పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాషా, త్రివేణి, వేణుగోపాల్, అంగన్వాడీ కార్యకర్త విమల, వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

**బుక్కరాయసముద్రం :** స్థానిక గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ అర్జున్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి వీటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, నాగరాజు, ఈశ్వరయ్య, ముసలన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.



జెండా ఊపి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**యల్లనూరు :** గ్రంథాలయ శాఖ కార్యాలయంలో లైబ్రేరియన్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం 57వ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు.

**రాప్తాడు :** స్థానిక గ్రంథాలయంలో అధికారి వి.వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. అలాగే నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమం లో హెచ్ఎం సాంబశివరావు, ఎంఇఒ పి.మల్లికార్జున, రిటైర్డ్ ఉద్యోగి బి.నాగన్న, జి.ఆదినారాయణరెడ్డి, తిరుపాలు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

**బ్రహ్మసముద్రం :** స్థానిక గ్రంథాలయంలో అధికారి గిరిస్వామి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. అలాగే నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పీ హైస్కూల్ ఇన్‌ఛార్జి హెచ్ఎం హనుమంతరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు రవికుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారి ఎర్రిస్వామి తో పాటు ఉన్నత పాఠశాల విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

**గుత్తి :** గ్రంథాలయాధికారి హెచ్.రామాంజనేయులు అధ్యక్షతన వారోత్సవాలు నిర్వహించారు. సామాజిక కార్యకర్త మహమ్మద్ సలీమ్, రిటైర్డ్ గ్రంథాలయ అధికారి ఎసి.సుబ్బన్న, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు సిద్దార్థ, పాఠకులు గౌడ్, కంభగిరి పాల్గొన్నారు.

# మధుమేహంపై అవగాహన ర్యాలీ

**ప్రజాశక్తి-అనంతపురం**

ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ వైద్య కళాశాల ఎండోక్రైనాలజీ, సామాజిక వైద్యశాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులు నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకూ తిరిగి సాయినగర్ మీదుగా ప్రభుత్వ వైద్య కళాశాల వరకూ నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు, సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ యుగంధర్ మధుమేహం లక్షణాలు, జాగ్రత్తలు, మందులు, ఆహారంపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్, సామాజిక వైద్యశాస్త్ర విభాగం ప్రధాన విభాగాధిపతి డాక్టర్ మధు, డాక్టర్ నిహారిక, ప్రొఫెసర్లు డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ శ్యాంప్రసాద్, డాక్టర్ శ్రీధర్‌రావు, డాక్టర్ నిహారిక, డాక్టర్ పునర్జీవన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి, పరదేశీనాయుడు, వైద్య శిక్షకులు పామన్న, ఫిజికల్ డైరెక్టర్ నరసింహనాయక్, తదితరులు పాల్గొన్నారు.



మధుమేహంపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**ఎస్‌కెయులో ప్రపంచ చక్కెర వ్యాధి దినోత్సవం**

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో ప్రపంచ చక్కర వ్యాధి దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.సోమశేఖర చక్కెర వ్యాధి లక్షణాలు, జాగ్రత్తలు, ఆహార అలవాట్లు, మందుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 పిఒ డాక్టర్ డి.జ్యోత్స్న, టీచింగ్ ఫాకల్టీ, ల్యాబ్ టెక్నిషియన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతిలో ఎమ్మెల్యేని కలిసిన నీలాస్వామి

**ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం**

ఏపి రాజధాని అమరావతిలో గురువారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ నీలాస్వామి మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం నీలాస్వామిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. విధి నిర్వహణలో కచ్చితత్వంతో పాటు ప్రజలకు నిరంతరం సేవలు అందించాలని ఆకాంక్షించారు. నీలాస్వామి మాట్లాడుతూ మారుమూల గ్రామమైన గుండిగానిపల్లికి చెందిన తనకు ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. మీ సలహాలతో కురుబ కులస్తుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కురుగౌడ, గ్రామ కమిటీ అధ్యక్షుడు శివలింగప్ప, భైరవానితిప్ప గ్రామ కమిటీ అధ్యక్షుడు కురి మల్లికార్జున, జిల్లా కురుబ సంఘం కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును కలిసిన నీలాస్వామి

# 'ఇంటింటా క్యాన్సర్ పరీక్షలు' కరపత్రాలు విడుదల

**ప్రజాశక్తి-శింగనమల**

వైద్యసిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఈబి.దేవి ఆదేశించారు. స్థానిక సబ్ సెంటర్‌లో గురువారం డిఎంహెచ్ఒ ఆధ్వర్యంలో 'ఇంటింటా క్యాన్సర్ పరీక్షలు'పై ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. శింగనమల, కల్లుమడి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే గ్రూపు సమావేశాలు నిర్వహించి గోడపత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్‌సిడి-సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ తేజస్విని, సూపర్వైజర్, సిబ్బంది గంగాధర్, అశ్వత్థనారాయణ, హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, ఆరోగ్య కార్యకర్తలు తిరుపాలమ్మ, నాగరాజు, బాబాఫకృద్దీన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టమోటా మండీ పరిశీలన

**అనంతపురం :** వర్షాకాలంలో మండీ నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలని డిపిఒ నాగరాజునాయుడు సూచించారు. నగర శివారులోని కక్కలపల్లి వద్ద ఉన్న టమోటా మండీలను గురువారం ఆయన పంచాయతీ సెక్రటరీ హిదయతుల్లాతో పర్యటించారు. శానిటేషన్ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. వారి వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.


## ఎరువుల దుకాణాలు తనిఖీ

**నార్పల :** నార్పలలోని పలు ఎరువుల దుకాణాలను గురువారం కళ్యాణదుర్గం ఎడిఎ ఎల్లప్ప ఆధ్వర్యంలో ఏవో సి.చన్నవీరస్వామి తనిఖీ చేశారు. ఎరువుల దుకాణదారులకు పలు సూచనలను చేశారు. వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలు సాగు చేసే రైతులకు కావాల్సిన ఎరువులను దుకాణంలో, రైతు సేవా కేంద్రాలోల అందుబాటులో ఉంచాలన్నారు. ఎమ్మార్పీకే విక్రయించాలని, ఎరువులు తీసుకున్న ప్రతి రైతుకూ కచ్చితంగా బిల్లు ఇవ్వాలన్నారు. ప్రతి దుకాణంలో స్టాక్‌ను ప్రతిరోజూ అప్డేట్ చేయాలన్నారు. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## యువతకు ఆదర్శం నెహ్రూ : డిసిసి అధ్యక్షులు

**ప్రజాశక్తి-ఉరవకొండ**

యువతకు జవహర్‌లాల్ నెహ్రూ జీవితం ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ సుదీర్ఘకాలం ప్రధానిగా పని చేసి పంచవర్ష ప్రణాళికలను తీసుకొచ్చి దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సోనియా శీన, అబ్బాస్, బ్యాళ్ల ప్రసాద్, షోయబ్, చంద్ర, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిసిసి అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి

## ఎమ్మెల్యే చొరవతోనే పదవులు

**ప్రజాశక్తి-అనంతపురం రూరల్**

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో తమకు కార్పొరేషన్ పదవులు దక్కాయని రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న తెలిపారు. వారు గురువారం నగరంలోని అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలమైన తమకు నామినేటెడ్ పదవులు కేటాయించినందుకు సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలిపారు.

## తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు

**ప్రజాశక్తి వెబ్ కథనానికి స్పందన**

**ఆత్మకూరు :** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రోడ్డులో తాగునీటి పైపులైన్ పగిలిపోయి రంధ్రం పడింది. దీంతో ఈ నెల 10వ తేదీ ప్రజాశక్తి వెబ్‌లో 'ఇలా ఉంటే ప్రమాదం జరగదా మరి' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై ప్రచురించిన ఎంపిడిఒ లక్ష్మీనరసింహా, సర్పంచి నాగరాజు గురువారం పైపులైన్ మరమ్మతులు చేపట్టి గుంతను పూడ్చి వేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి

**ప్రజాశక్తి-ఉరవకొండ**

ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతిభీమ్‌రెడ్డి, జెడ్‌పిటిసి హనుమంతు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురు వారం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో షకీలా బేగం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీలు వారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సభ్యులకు సమాచారం లేకుండా అధికారిక కార్యక్రమాలు నిర్వహించడం ఏంటని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిడిఒను శాలువా, పూలమాలలతో సన్మానించారు. అలాగే నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సమావేశంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి భాస్కర్, ఈఓపిఆర్డి సత్యబాబు, వైస్ ఎంపీపీ మోదుపల్లి సునీత, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా 71వ జాతీయ సహకార వారోత్సవాలు

**ప్రజాశక్తి-అనంతపురం**

నగరంలోని సుభాష్ రోడ్డులో ఉన్న అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం జాతీయ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఛైర్మన్ డాక్టర్ జెఎల్.మురళీధర్ సహకార జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ సహకార వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. సహకార సంఘాలు, ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పాలకవర్గం సభ్యులు, ఉద్యోగులు పరస్పర సహకారంతో పని చేయాలన్నారు. పేద, మధ్యతరగతి, బలహీన వర్గాల ప్రజలకు సహకార వ్యవస్థ బ్యాంకింగ్ రంగంలో అనేక సేవలు అందిస్తుందన్నారు. ఆర్‌డిటి స్టేడియంలో ఈ నెల 17వ తేదీ ఉద్యోగులు, పాలకవర్గ సభ్యులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్, 19న బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఇఒ ఎం. విజయభాస్కర్, వైస్ ఛైర్మన్ వెంకటాద్రి, పాలకవర్గం సభ్యులు కృష్ణకుమార్, సుంకర రమేష్, మాగిశెట్టి చంద్రశేఖర్, రొళ్ల భాస్కర్, చింతా భాస్కర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



సహకార జెండా ఆవిష్కరించిన జెఎల్.మురళి

**రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో..**

నగరంలోని రాంనగర్‌లో ఉన్న రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో గురువారం 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విశిష్ట అతిథిగా స్పెషల్ కేడర్ డిప్యూటీ రిజిస్ట్రార్ నారాయణస్వామి హాజరై సహకార జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ డాక్టర్ జెఎల్.మురళీధర్ హాజరయ్యారు. శిక్షణ కేంద్రంలో ఉండే డిసిఎం, సిఎ శిక్షణార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజారెడ్డి, మహిళా అధ్యాపకులు మేదని, నాగవీణ, తదితరులు పాల్గొన్నారు.

**సహకార జెండా ఆవిష్కరణ**

**బ్రహ్మసముద్రం :** భైరవానితిప్ప ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో గురువారం 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. భైరవానితిప్ప సహకార సంఘం పిఐసి మారుతి ఆ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సంఘంలో ఉన్న రైతులందరూ ఈకేవైసీ చేసుకోవాలన్నారు.

## ఎస్‌కె ఇంజనీరింగ్ కాలేజీలో నెహ్రూ జయంతి

**అనంతపురం :** శ్రీకృష్ణదేవరాయ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూనివర్సిటీ యూజీ డీన్ ప్రొఫెసర్ రమణ హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నెహ్రూ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సోమశేఖర్, యూజీ డీన్ ప్రొఫెసర్ రమణ, ఎఆర్.తిమ్మప్ప, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెహ్రూ జీవితం ఆదర్శప్రాయం : మేయర్

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

దేశాభ్యుదయానికై అనునిత్యం పాటుపడిన జవహర్ లాల్ నెహ్రూ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో ఆయన చిత్రపటానికి మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్, సైపుల్లా బేగ్, అబూసాలేహా, లాలూ, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈఈ రాధాకృష్ణ, డిఈలు నరసింహులు, దాక్షాయిని, మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ద్రాక్ష నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్ వసీం, తదితరులు


మంత్రి సహకారంతో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకు

## మంత్రి కేశవ్ సహకారంతో తాగునీటి ట్యాంకులు

**ప్రజాశక్తి-ఉరవకొండ**

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని విడపనకల్లు సర్పంచి బోయ చంద్రశేఖర్ తెలిపారు. మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో విడపనకల్లు గ్రామంలో 7 తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. ముందుగా గ్రామంలో బోర్లు వేయించి మినీ సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు బోయ హనుమంతు, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, ఎస్ఎంసి ఛైర్మన్లు బండి శ్రీనివాసులు, సాల్మన్‌రాజ్, రామాంజనేయులు, వీరన్న, రంగస్వామి, పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**ప్రజాశక్తి-అనంతపురం**

నగర శివారులోని ఇటుకలపల్లి సమీపంలో ఉన్న అనంతలక్ష్మి ఇంటర్ నేషనల్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ టౌన్, కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ సువర్ణ హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత, బాలలే అన్నారు. పాఠశాల ఛైర్మన్ అనంత రాముడు మాట్లాడుతూ పిల్లలు సరైన మార్గంలో పయనిస్తే మన దేశ కీర్తి ప్రపంచమంతటా వ్యాపిస్తుందన్నారు. వైస్ ఛైర్మన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దితే దేశం అన్ని విధాలుగా బలపడుతుందన్నారు. పిల్లలు నెహ్రూ వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఆటల పోటీల విజేతలకు ఛైర్మన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిఎఒ నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**మాంటిస్సోరి పాఠశాలలో..**

నగరంలోని గుత్తి రోడ్డు, సంఘమేశ్ సర్కిల్‌లో ఉన్న మాంటిస్సోరి పాఠశాలలో చిల్డ్రన్స్‌డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల కరస్పాండెంట్ సి.సుర్యనారాయణరెడ్డి నెహ్రూ చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపాళ్లు పద్మావతి, రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మోక్షిత్ స్కూలులో ..**

విన్సెంట్ ఫెర్రర్‌నగర్‌లోని మోక్షిత్ పాఠశాలలో చిల్డ్రన్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి. కరస్పాండెట్ సుబ్బారెడ్డి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీ సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

**'నారాయణ' పాఠశాలలో..**

నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు పాపంపేటలో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో 'స్పోర్ట్స్ మీట్' నిర్వహించి పిల్లలకు బహుమతులు, మెడల్స్, ప్రశంసాపత్రాలు, మిఠాయిలు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ఎజిఎం సుధాకర్ రెడ్డి, హెచ్‌ఎం రాధానాయుడు, క్లస్టర్ ప్రిన్సిపల్ నీలిమ, వైస్ ప్రిన్సిపల్ గౌసియా, పవిత్ర, వాణి పాల్గొన్నారు.

**శ్రీచైతన్య టెక్నోలో..**

నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఎజిఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌లో విద్యార్థులు వివిధ రకాల దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబుసుం, ఏవో గోపాల్, కోఆర్డినేటర్ ఇర్షాద్, డీన్‌లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, ప్రైవరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జులు భారతి, మంజుల పాల్గొన్నారు.

**లోటస్ కిడ్స్ ఇంటర్నేషనల్ అమెరికన్ స్కూల్‌లో ..**

నగరంలోని సరోజినీ రోడ్డులోని వసుంధర దేవి హాస్పిటల్ పక్కన ఉన్న లోటస్ కిడ్స్ ఇంటర్నే షనల్ అమెరికన్ స్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కరస్పాండెంట్ డాక్టర్ నిర్మల ఆనంద్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, జబీనా, పాల్గొన్నారు.

**బొమ్మనహాల్ :** బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని లింగదహాల్, శ్రీధరఘట్ట గ్రామా ల్లో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. బాలికలను పుట్టనిద్దాం.. బాలికలను బతకనిద్దాం.. బాలికలను చదవనిద్దాం.. బాలికలను ఎదగనిద్దాం.. అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

**నార్పల :** మండలంలోని బి.పప్పూరు జడ్పీ హైస్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్‌ఎంసి ఛైర్మన్ లక్ష్మీనారాయణ సొంత ఖర్చుతో పిల్లలకు ప్రతేకంగా భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాధాశ్రీదేవి, హిందీ పండితులు డా. జూటూరు షరీఫ్ ఉపన్యసిం చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట నాయుడు, నాగరాజు, మహేష్‌రెడ్డి, కొండారెడ్డి, రామన్న, శశికళ, పవిత్ర, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

**బెళుగుప్ప :** స్థానిక సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరెస్పాండంట్ మారెన్న అధ్యక్షతన నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయుల సిరిపురం నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగభూషణం, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో..**

**కళ్యాణదుర్గం రూరల్ :** బాల్యంలో మంచి అలవాట్లు అలవడితేనే పెద్దయ్యాక మంచి లక్ష్యాలను సాధించగలరని శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ నరసింహాచారి తెలిపారు. పట్టణంలోని శ్రీ వివేకానంద పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక అలరించాయి. అనంతరం పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

**సంజీవరాయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో..**

**శింగనమల :** మండలంలోని చిన్నమట్లగొంది గ్రామంలో ఉన్న సంజీవరాయ విద్యానికేతన్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ రామాంజనేయులు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనాథ పిల్లలను స్కూల్‌లో ఉచితంగా చేర్చుకుంటామన్నారు.

**రేగడి కొత్తూరులో ..**

**బుక్కరాయసముద్రం :** మండల పరిధిలోని రేగటి కొత్తూరు ఎంపియుపి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఆర్‌జి.సీతారామరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణయ్య, షమీవుల్లా, బాబ్జీ నాయక్, శ్రీలక్ష్మి, సూర్యుడు, మీనాకుమారి, చాంద్‌బాషా పాల్గొన్నారు.



అనంతపురం మోక్షిత్ పాఠశాలలో...


కళ్యాణదుర్గం : వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు

## వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల గది ప్రారంభం

**ప్రజాశక్తి-అనంతపురం**

అనంతపురం వైద్య కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల కల నెరవేరింది. ఆ విద్యార్థుల సంఘం రెండు నెలల క్రితమే మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. వారికి మెడికల్ కళాశాలలో ఓ గదిని కేటాయించగా గురువారం ప్రిన్సిపల్‌తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్‌ఎస్.వెంకటేశ్వరరావు, ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఆచార్య డాక్టర్ రామస్వామినాయక్ రిబ్బన్ కత్తిరించి గదని ప్రారంభించారు. ఏప్రిల్‌లో కళాశాల రజతోత్సవ సంబరాలు నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ నవీన్, డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ చలపతి, డాక్టర్ తెలుగు మధు, ప్రభుత్వ వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ వైఎంఎస్ ప్రసాద్, పూర్వ విద్యార్థుల సంఘం కోశాధికారి డాక్టర్ మధుసూదన్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ విజయ్‌కుమారి, డాక్టర్లు శ్రీనివాసరావు, మెడికల్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి, పరదేశినాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిని కలిసిన టిడిపి నేత పుల్లారెడ్డి

**ప్రజాశక్తి-పుట్లూరు**

మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా హెచ్‌ఎల్‌సి నీటితో సుబ్బరాయుడు సాగర్, పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులను నింపాలని మండల టిడిపి నాయకుడు పి.పుల్లారెడ్డి ఎంపిని కోరారు. పుల్లారెడ్డి గురువారం అనంతపురంలోని పార్టీ కార్యాలయంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణను కలిసి విన్నవించారు. అలాగే పుట్లూరును కరువు మండలంగా ప్రకటించాలని ఎంపిని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సత్కారం

**ప్రజాశక్తి-శింగనమల**

రాష్ట్ర నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణను గురువారం అనంతపురం పార్లమెంట్ నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఎం.వెంకటప్ప ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. ఆదినారాయణ శింగనమల నియోజకవర్గంలో టిడిపి అభివృద్ధికి ఎంతో కృషి చేయడంతోనే నామినేటెడ్ పదవి దక్కిందన్నారు. కార్యక్రమంలో చిదంబరప్ప, వెంకట్రాముడు, రవి, బాలు, మధు, వెంకటముని, శివ, రాజు, గురు, రామసుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన అవసరం

**రాయదుర్గం రూరల్ :** ప్రతి విద్యార్థి బాల్యం నుంచే ఆరోగ్య సూత్రాలు అలవాటు చేసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ సూచించారు. మండలంలోని పల్లేపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల చాలా జబ్బులు రాకుండా నివారించవచ్చున్నారు.

## ఎస్‌ఎంసి ఛైర్మన్‌కు హెచ్‌ఎం బెదిరింపు

**ప్రజాశక్తి-ఉరవకొండ**

నేననుకుంటే ఒక్క రోజులో నిన్ను పదవి నుంచి తొలగిస్తానని హెచ్‌ఎం ఎస్‌ఎంసి (స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ) ఛైర్మన్‌ను బెదిరించిన సంఘటన గురువారం విడపనకల్లులో చోటుచేసుకుంది. వివరాలు.. అంబేద్కర్ కాలనీలోని ప్రైమరీ పాఠశాలలో రెండు రోజులుగా విద్యార్థులకు ఒకే రకమైన భోజనం పెట్టడం, తోటి ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లడంపై ఎస్‌ఎంసి ఛైర్మన్ సాల్మన్‌రాజ్ హెచ్‌ఎం భూమా రామాంజనేయులును ప్రశ్నించారు. దీంతో కోపోద్రిక్తుడైన హెచ్‌ఎం నన్ను అడగడానికి నువ్వెవరు అంటూ పరుష పదజాలంతో ఉపయోగిస్తూ నేను అనుకుంటే నిన్ను ఒక్క రోజులో తొలగిస్తానని బెదిరింపులకు దిగాడు. హెచ్‌ఎం వైఖరిపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తానని సాల్మన్‌రాజ్ తెలిపారు.

## మహబూబ్ సుబానీ కట్ట ప్రారంభం

**ప్రజాశక్తి-నార్పల**

స్థానిక ఉయ్యాలకుంట కాలనీలో గురువారం సాయంత్రం మండల టిడిపి నాయకులు ఆకుల విజయ్‌కుమార్(బాబు) మహబూబ్ సుబానీ కట్టను ప్రారంభించారు. గతంలో శిథిలమైన ఈ కట్టను స్థానికుల విన్నపం మేరకు మరమ్మతులు చేయించారు. ఆ పనులు అన్ని పూర్తి కావడంతో గురువారం బాబు ప్రారంభించారు. అనంతరం కాలనీవాసులు బాబును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇస్మాయిల్, ప్రదీప్, నాగభూషణం, లోకేష్, తదితరులు పాల్గొన్నారు

## చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు

**ప్రజాశక్తి-శింగనమల**

మండలంలో ఎవరైనా చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శరత్‌చంద్ర హెచ్చరిం చారు. ఆయన గురువారం మండలంలోని పెరవలి గ్రామంలో పర్యటించారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా చర్యలు, చోరీలు, ఇసుక అక్రమ రవాణా, తదితర అంశాలపై అవగాహన కల్పించాను. ఎలాంటి క్రిమినల్ కేసుల్లో ప్రమేయం ఉన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించొద్దు

**ప్రజాశక్తి-ఉరవకొండ**

పట్టణంలో ప్రధాన రహదారి పక్కన చిరు వ్యాపారులు ప్రజలు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఎస్ఐ జనార్ధన్‌నాయుడు సూచించారు. ఎస్ఐ గురువారం టవర్ క్లాక్ సమీపంలో ఎఐటియుసి అనుబంధ తోపుడు బండ్ల యూనియన్ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. చిరు వ్యాపారులు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల వాహనదారులు వాహనాలు పార్కు చేసుకోవటానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, నాయకులు సుల్తాన్, తోపుడుబండ్ల యూనియన్ నాయకులు చక్రధర్, గంగాధర్, చెన్నరాయుడు పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్**

బాలల దినోత్సవం సందర్భంగా గురువారం శెట్టూరులోని జడ్పీ హైస్కూల్, కేజీబీవీలో వంద మంది 9వ తరగతి విద్యార్థులకు ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దెనాయక్ స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ చేశారు. బద్దె నాయక్ మాట్లాడుతూ త్వరలో శెట్టూరు మండలంలోని అన్ని పాఠశాలలకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శెట్టూరు ఎంఇఒ శ్రీధర్, హెచ్‌ఎం ఫిరోజ్‌ఖాన్, ఉపాధ్యాయులు రవిశంకర్, దివాకర్‌రెడ్డి, ట్రస్టు కోశాధికారి వహాబ్ అబ్దుల్ ఖాన్, ఎంఎస్. హనుమంతరాయుడు, సాయినాథ్ పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన బద్దెనాయక్

## పశు సంపద వృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం**

పశుసంపద వృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా వ్యాధి నిర్ధారణ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రయ్య తెలిపారు. ఆయన గురువారం బ్రహ్మసముద్రం ఇన్‌ఛార్జి పశు వైద్యాధికారి డాక్టర్ నవీన్ కుమార్‌తో కలిసి బ్రహ్మసముద్రం, చెలిమేపల్లి, గోవిందదొడ్డి గ్రామాల్లో పర్యటించారు. గొర్రెలు, మేకల మృతికి కారణాలు తెలుసుకుని, రక్తం, చర్మం నమూనాలు సేకరించారు. పశువులకు వ్యాధులు రాకుం డా వ్యాక్సిన్ వేయించాలన్నారు. ప్రభుత్వం గోకులం షెడ్లు మంజూరు చేసింద న్నారు. వారి వెంట పశువైద్య సహాయకులు సుధ, కులశేఖర్, జలీల్, గొర్రెల కాపరులు ఉన్నారు.

## జీవాల మృతిపై ఆరా

**రాయదుర్గం రూరల్ :** ఇటీవల వ్యాధుల బారినపడి మృతి చెందిన మేకలు, గొర్రెలపై జిల్లా వ్యాధి నిర్ధారణ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రయ్య రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మండలంలోని రాతిబావివంక గ్రామంలో రైతులతో మాట్లాడారు. అలాగే రక్త, చర్మ నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపారు. ఆయన వెంట పశువైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి, పశువైద్య సహాయకులు సుధ, కులశేఖర్, జలీల్, గొర్రెలకాపరులు పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోండి

**ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్**

రబీ సీజన్‌లో వేరుశనగ పంట సాగు చేసే రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో కె.స్వాతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ అర ఎకరాలోపు ఉన్న రైతులకు 30 కిలోల బ్యాగు ఒకటి, ఎకరా ఉన్న రైతుకు 2 బ్యాగులు, ఎకరాపైన ఉన్న రైతులకు 3 బ్యాగుల చొప్పున 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తామన్నారు. మార్కెట్ విలువ రూ. 9,600 ఉండగా సబ్సిడీ రూ. 3,800 పోనూ రూ. 5,760 చెల్లించాలన్నారు.

# ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

జిల్లాకేంద్రంలో నిర్వహించే 78వ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ - 2024ను సజావుగా నిర్వహించి, విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సూచించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు జరిగే ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్ మాట్లాడుతూ ఫుట్‌బాల్ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచేందుకు జిల్లా అధికారులు, మీడియా, భాగస్వాములు సహకరించాలని పిలుపునిచ్చారు. మీడియా విచారణల కోసం 9985506638 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆల్ ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కళ్యాణ్ చౌబెయి, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ మాంఛూ ఫెర్రర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వేణుమాధవ్, చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ సుధాకర్, విశాఖపట్నం జిల్లా జనరల్ సెక్రెటరీ చిన్నబాబు, అనంతపురం జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ పిఆర్ఒ దీపక్ దయానంద్, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఒ గురుస్వామి శెట్టి పాల్గొన్నారు.



ఫుట్‌బాల్ టోర్నీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్


నెహ్రూకు నివాళులు అర్పిస్తున్న ఇన్‌ఛార్జి విసి సుదర్శనరావు

## సాంకేతిక అభివృద్ధికి నెహ్రూ తోడ్పాటు

**అనంతపురం** : భారత్ సాంకేతిక అభివద్ధికి మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన తోడ్పాటు అందించారని జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్.సుదర్శనరావు తెలిపారు. అనంతపురము జెఎన్‌టియులో నెహ్రు జయంతి వేడుకలను పరిపాలన భవనంలో గురువారం నిర్వహించారు. కళాశాల ఆవరణలో నెహ్రు విగ్రహానికి వీసీ ఓఎస్‌డి ఎన్.దేవన్న, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్యలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి నెహ్రు చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు భానుమూర్తి, సత్యనారాయణ, నాగ ప్రసాద్ నాయుడు, సురేష్ బాబు, ఈశ్వర్ రెడ్డి, విబి.చిత్ర, బి.దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. జెఎన్‌టియు అనుబంధ తైల సాంకేతిక ఔషధ పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సంచాలకులు డాక్టర్ జివి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.గోపీనాథ్, ఫుడ్‌టెక్నాలజీ బిభాగాధిపతి ఎ.స్వరూప రాణి, డిప్యూటీ రిజిస్ట్రార్ బి.దుర్గాప్రసాద్, బోధనా సిబ్బంది నేత్ర వాణి లహరి, రాజేష్, పవన్, మహేష్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంకు తాళం

### గ్రామ వైసిపి నాయకుని నిర్వాకం

**ప్రజాశక్తి-పెద్దవడుగూరు**

చిన్నారులు బాలల దినోత్సవాన్ని సంబరంగా జరుపుకోవాల్సిన వేళ వారి అంగన్‌వాడీ కేంద్రానికి తాళం పడింది. తన సొంత స్థలంలో నిర్మించిన భవనం తనదంటూ వైకాపా నాయకుడు కేంద్రానికి తాళం వేయడం శోచనీయం. పెద్దవడుగూరు మండలం బుర్నాకుంట గ్రామంలో గురువారం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ఎదుమల్ల పక్కీరప్ప తన స్థలాన్ని 2013వ సంవత్సరం అంగన్వాడీ కేంద్రానికి ఉచితంగా ఇచ్చారు. ఆ స్థలంలో ప్రభుత్వం నిధులతో ఆయన ద్వారానే భవన నిర్మాణం చేపట్టింది. ఈ నేపథ్యంలో బాలల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది ఆ ప్రాంగణంలో మొక్కలు నాటించాలని నిర్ణయించారు. కేంద్రం సమీపంలో ఉన్న రాళ్లను తొలగించేందుకు సిబ్బంది ప్రయత్నించారు. ఈ సమయంలో పక్కీరప్ప అడ్డుకున్నారు. తన స్థలంలో తనకు తెలియకుండా మొక్కలు ఎవరు నాటమన్నారంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చిన్నారులను బయటకు పంపించి కేంద్రానికి తాళం వేశారు. కేంద్రానికి తాళం తీయాలంటూ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షంషాద్‌బేగం, కార్యకర్తలు ఆయన్ను కోరినా పట్టించుకోలేదు. దీంతో చిన్నారులను ఆరుబయటనే కూర్చోబెట్టి వంటను తయారు చేసి వడ్డించారు. ఈ విషయం తెలుసుకున్న తహశీల్దార్ ఉషారాణి రెవెన్యూ అధికారులను గ్రామానికి పంపించారు. పక్కీరప్పతో మాట్లాడి మధ్యాహ్నానికి కేంద్రం తెరచుకునేలా చర్యలు తీసుకున్నారు.


కేంద్రానికి తాళం వేయడంతో బయట భోజనం తింటున్న చిన్నారులు

## మున్సిపల్ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు చేపట్టాలి : యుటిఎఫ్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

మున్సిపల్ ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప కోరారు. ఈ మేరకు డీఈవో ఎం.ప్రసాద్ బాబును గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉద్యోగోన్నతుల ప్రక్రియ ఇంకా మొదలు కాలేదన్నారు. దీనిపై స్పందించి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు రమణయ్య, శ్రీనివాసులు, నాగేంద్ర, కృష్ణకాంత్, చంద్రమోహన్, మహేష్, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

## మరింత ఎక్కువగా భూసార పరీక్షలు : కలెక్టర్


భూసార పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

**ప్రజాశక్తి-అనంతపురం**

భూసార పరీక్షలు మరింత ఎక్కువగా నిర్వహించి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతపురం పట్టణంలోని ఆదిమూర్తి నగర్‌లో ఉన్న వ్యవసాయ శాఖ భూసార పరీక్షల కేంద్రం, క్రిమి సంహారక పరీక్ష కేంద్రం, అగ్రికల్చర్ ఎడి కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. భూసార పరీక్షల కేంద్రంలోని ప్రయోగశాల, సూక్ష్మ ధాతువుల ప్రయోగశాల, విత్తన ప్రయోగశాల, వాటర్ అనాలసిస్, రంగు నేల స్వభావ విశ్లేషణ గదులను పరిశీలించారు. ప్రయోగశాలలో ఏవోల ద్వారా మట్టి నమూనా పరీక్ష చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. సంచార భూసార పరీక్ష వాహనాన్ని నిరుపయోగంగా ఉంచకుండా రైతులకు ఉపయోగపడే విధంగా ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యాలయాల పరిధిలో జీతభత్యాలు తీసుకుంటూ డిప్యూటేషన్‌పై పని చేస్తున్న ఉద్యోగుల డిప్యూటేషన్‌ను రద్దుచేసి ఇక్కడే కొనసాగే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఎడిలు పుష్పలత, హేమావతి, రవి పాల్గొన్నారు.

## సారూ..నీటి కష్టాలు తీర్చండి..!

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్**

నీటి కష్టాలు తీర్చండి సారూ అంటూ మండల పరిధిలోని మోరేపల్లి గ్రామస్తులు వేడుకుంటున్నారు. గత వారం రోజులుగా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం నాడు గ్రామ ప్రధాన రోడ్డుపై ఖాళీ బిందెలతో బైటాయించి ఆందోళన చేపట్టారు. తాగడానికి, రోజువారీ అవసరాలు తీర్చుకునేందుకు నీళ్ల లేక ఇబ్బంది పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.


రోడ్డుపై బైటాయించి ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

## నృత్యంలో బాలపురస్కార్ అవార్డు

**ప్రజాశక్తి-అనంతపురం**

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా కూచిపూడి నత్యంలో ఉత్తమ బాల పురస్కార్ అవార్డు పొందిన నత్య కళా నిలయం సంధ్యా మూర్తి శిష్యురాలు ఆదిరెడ్డి హస్విత మహాలక్ష్మిని అర్బన్ బ్యాంక్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన జాతీయ బాలల దినోత్సవంలో సన్మానించారు. అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ మురళి, పుట్టపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు చేతుల మీదుగా ఆదిరెడ్డి హస్విత మహాలక్ష్మి ఉత్తమ బాల పురస్కార్ అవార్డును అందుకున్నారు. హస్విత నృత్య శిక్షణకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని అర్బన్ బ్యాంకు ఛైర్మన్ మురళి తెలిపారు.

## పోసాని వ్యాఖ్యలపై 'పోతుల' ఆగ్రహం

**పజాశక్తి -అనంతపురం**

టిటిడి ఛైర్మన్ బిఆర్.నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసాని కృష్ణమురళిపై పద్మశాలి సంక్షేమ, అభివద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు ఆగ్రహం వ్యక్తం చేవారు. గురువారం తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరమేశ్వర, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వైసిపి నేతలు కొందరు సోషియల్ మీడియాలో అవమానకరంగా పోస్టులు పెడుతున్నారని చెప్పారు. ఇలాంటి వారికి ఆ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నుంచి కింద స్థాయి నాయకుల వరకు అందరూ వత్తాసు పలుకుతుండడం విచారకరం అన్నారు. అధికార మదంతో మహిళలు అని కూడా చూడకుండా అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారెవరినీ వదిలేది లేదన్నారు.

**పోసాని దిష్టిబొమ్మ దహనం**

టీటీడీ ఛైర్మన్ బిఆర్.నాయుడుపై వైసిపి నాయకులు, సినీ నటుడు పోసాని కృష్ణ మురళి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తెలుగు యువత, టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అనంతపురంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. బిఆర్.నాయుడుపై అనసవర వ్యాఖ్యలు చేసిన పోసానిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తెలుగు యువత నాయకులు బంగి నాగ, టిడిపి ఎస్సీ సెల్ నగర కార్యదర్శి చిర్రాళ్ల రామాంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు బొడ్డుగొల్ల రామాంజనేయులు, పృథ్వీరాజ్, సాయికుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## 16న మాదిగల ఆత్మీయ సమావేశం

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన అనంతపురం లలిత కళాపరిషత్‌లో మాదిగల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఛైర్మన్ బిసిఆర్.దాస్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరవుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## 18న విజయవాడలో మహాధర్నా : ఎస్ఎఫ్ఐ

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 18న విజయవాడలో మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ తెలిపారు. మహాధర్నాకు సంబంధించిన పోస్టర్లను గురువారం నాడు అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 3,480 కోట్లు రూపాయలు విద్యా దీవెన వసతి దీవెన బాకాయలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో రూ.3000 మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. తల్లికి వందనంను ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని కోరారు. జీవో 77ను రద్దుచేసి పీజీ చదివే విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయాలన్నారు. డిగ్రీలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్‌తో మహాధర్నాన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.